# ముసుగులు!

తెలగరెడ్డి పుల్లయ్య

తనముందు పెట్టిన లిస్ట్ వంక చికాగ్గా చూసి, "ఏమిటీ?" అన్నాడు ప్రకాశరావు.

అతడో అర నిముషం ఓపికపట్టి చదివితే విషయం అర్థమయ్యేదే. కానీ చందాలివ్వడమన్నది సోమరితనాన్ని ప్రోత్సహించడమే నన్నది అతని నిశ్చితాభిప్రాయం. పైగా ప్రస్తుతం అతని మూడ్ అసలు బాగాలేదు. ఆఫీసుకొచ్చేముందు, ఇంటి దగ్గర భార్య సృష్టించిన సీనుతో అతని మనసంతా వికలమైపోయింది.

"మన స్వీపర్ తాయారమ్మ బాగా సిక్ అయింది కదండీ! నెలరోజుల్నుండి హాస్పటల్లోనే ఉంది. ఇప్పటికి పదిహేను వేలవరకూ ఖర్చుపెట్టాడు వాళ్లబ్బాయి. మనమూ ఒక చేయి వేస్తే బాగుంటుందని ఈ ప్రయత్నం...!" అన్నాడు రంగారావు. అతడో గుమాస్తా ఆఫీసులో.

'ఆఫీసు డ్యూటీ కంటే ఇలాంటి కార్యక్రమాల్లోనే ఇతనికి ఆసక్తి ఎక్కువ!' అనుకున్నాడు ప్రకాశరావు.

"మన డిపార్ట్‌మెంటు ఈ ఖర్చులకిస్తుంది కదా?" అన్నాడు ఆ లిస్టులోని పేర్లూ, వాటికెదురుగా వేసిన 'ఫిగర్లూ' పైనుంచి కిందకు చూస్తూ.

అతడు హేళనగా నవ్వాడు. "మీకు తెలియందేముంది సార్?



అదొచ్చేటప్పటికి మనిషి ఉండడు. చూస్తూ చూస్తూ తోటి మనిషిని, అందునా మన ఆఫీసు మనిషిని అలా వదిలేస్తామా చెప్పండి!" అన్నాడు తిరిగి అతన్నే ప్రశ్నిస్తూ.

'ఎదుటి మనిషి తప్పించుకోలేని మెలికలేసే ఎక్స్‌పర్ట్ ఇతడు!' అనుకుంటూ ఇబ్బందిగా కదిలాడు.

తనకైతే సుతరామూ ఇష్టం లేదు. ఆ స్వీపర్‌మీద, సూర్యం అని పిలవబడే ఆవిడ కొడుకుమీద తనకేమాత్రం సదభిప్రాయం లేదు. ఆ స్వీపర్ వయసులో అన్ని వేషాలూ వేసిన బాపతని తనకి తెలుసు. ఇక ఆ సూర్యం 'గంతకు తగిన బొంత'. అప్పుడప్పుడూ తల్లికోసం ఆఫీసుకొస్తూంటాడు. ఏదో వర్క్‌షాప్‌లో మెకానిక్‌గా పని చేస్తాడని, బాగా తాగుతాడని తను విన్నాడు. బుగ్గనో కిళ్లీ, పై మూడు గుండీలూ వదిలేసిన షర్టూ, రేగిపోయిన జుట్టూ, నిర్లక్ష్యంగా ఉండే మాట తీరూ, తను విన్నదాన్ని బలపరిచేట్టుగానే ఉండేవి. వీళ్లకా తను సాయం చేయాల్సింది!

కానీ తప్పుకోవడం కూడా సాధ్యపడదే! ఆఫీసులో తను గౌరవనీయమైన మేనేజరు. స్టాఫంతా సహాయం చేస్తూ, తను చేయకపోతే అదో వార్త అవుతుంది. అదీ తనకిబ్బందే. అందుకే సంతకం పెట్టాడు. అందరూ పాతిక వేస్తే, తను ఏభై వేశాడు. ఏం చేస్తాడు ...? తన హోదా కూడా కనపడాలి.

'మనసుకి నచ్చని విషయం. ఊరుకోవడానికి వీల్లేని స్థితి' తనమీద తనకే చికాకు కలిగింది. అది మరిచిపోవడానికి ఒక ఫైలు తీశాడు.

అయితే ఆ ఫైల్లోని వ్యవహారమేదీ తలకెక్కడంలేదు. ఇప్పుడు ఇంటి దగ్గర ప్రహసనం మళ్లీ ప్రత్యక్షమైంది మనసులో.

ఎప్పుడూ లేనిది, సుశీలను బాగా కేకలేశాడీవేళ. నిజానికి తను తిట్టాల్సింది ఆమెను కాదు. ఆ ముసలివాళ్లను. నెలనెలా తను ఎంతో కొంత పంపుతూనే ఉన్నాడు. దానితో సంతృప్తి పడక, వాళ్లక్కావలసినంత పంపమంటే తనకెలా సాధ్యపడుతుంది?

'నీవేదో లక్షలార్జిస్తున్నావని మేము అనుకోవడంలేదు. కానీ తమ్ముడి సంపాదన కూడా అంతంత మాత్రమేనని నీకూ తెలుసు. అప్పటికీ మా ఇద్దర్నీ భరిస్తూ పెద్ద బాధ్యతను మోస్తున్నాడు. నీవు పెద్ద కొడుకువైయుండి ఇలా వంద్నా, ఏభై పంపిస్తే ఏ మూలకి మాకు?' అంటూ

## నన్ను ఇబ్బందిపెట్టిన నటులు

**'సూర్యవంశం' చిత్రాన్ని హిందీలో నిర్మించాలనుకున్నప్పుడు అమితాభ్ బచ్చన్‌తో కాక, పేరున్న చిన్నవాళ్లతో తీయలేకపోయారా?**

నటులెవరైతేనేం, నటించే ప్రతిభ వుండాలి కాని! లోగడ బాలీవుడ్ శ్రీదేవి, రంభ, రమ్యకృష్ణ, జయప్రద వంటి నటీమణులను అంగీకరించలేదా? నటనకు పరిధులు లేవు!

**'సూర్యవంశం' తరువాత ఎవరైనా మీ దర్శకత్వంలో నటించటానికి ఉత్సుకత చూపలేదా?**

అనిల్‌కపూర్, గోవింద వంటి హేమాహేమీలు నా దర్శకత్వంలో నటించటానికి కుతూహలం చూపారు. హిందీలో కూడా చిత్రాలు తీయగలనన్న నమ్మకం ఇప్పుడేర్పడింది. మంచి సబ్జెక్టు కోసమే చూస్తున్నా!



**నటులతో ఎప్పుడైనా ఇబ్బందులు కలిగాయా?**

ఆ! 'సీతారత్నం గారి అబ్బాయి' తీస్తున్నప్పుడు హీరో వినోద్‌కుమార్‌తోనూ, '420' సమయంలో కమెడియన్ సుధాకర్‌తోనూ చాలా ఇబ్బందులొచ్చాయి. అందుకని ఇంక వారితో చేయకూడదని నిర్ణయించుకున్నాను.

**చిన్న బడ్జెట్ చిత్రాలే ఎందుకు చేస్తారు?**

నాకు పూర్తి స్వాతంత్ర్యం వుంటుంది. నా సబ్జెక్టుకు ఎవరు సరిపోతారో తెలుస్తుంది. నా పనిలో ఎవరూ కల్పించుకోలేరు. అదే పెద్ద బడ్జెట్ చిత్రమనుకోండి, పెద్ద నటులను ఏమీ అనలేము. వారినే అనుసరించాల్సివుంటుంది. చిత్రం ఫెయిలైనా వారికి పెద్ద బాధ్యత వుండదు. మరి వాటినుంచి తప్పించుకోవాలంటే ఇదే దారి! ఏమంటారు?

మనమేమంటాము?

ఎన్.

ఘాటుగా రాశాడు తండ్రి.

తనకు కడుపు మండిపోయింది. తనని విమర్శించడమే కాదు, తమ్ముణ్ణి పైకెత్తుతున్నాడాయన.

"ఇక్కడ మనమేదో బాగుపడిపోతున్నామని వాళ్ల ఏడుపు. వచ్చే సంవత్సరమైనా బిల్డింగు కట్టాలని ప్రతి పైసా కూడబెడుతున్నాం. అవసరాలు కూడా మానుకుంటున్నాం. నేను చీర కొనుక్కుని సంవత్సరం దాటింది. మన బాధలు వాళ్లకెందుకు వినపడతాయి మన పిచ్చిగానీ!" సుశీల అందుకున్నది. జాతివైరంలా, అత్తమామల్ని విమర్శించడానికి ఓ కారణం దొరికితే చాలు ఆమెకు. చేస్తున్న పని ఆపేసి మరీ చేతులు తిప్పుతూ అన్నది.

అసలే ఉడికిపోతున్న ప్రకాశరావుకి, ఆఫీసుకి టైము కూడా అయిపోతూండడంతో చిర్రెత్తింది.

"ఆ సొద ఆపి కారియర్ పెడతావా, లేదా?" అంటూ కసురుకున్నాడు.

నిజానికి తన చదువుకోసం, తల్లీ తండ్రీ ఎన్నో బాధలు పడ్డారు. తమ సుఖాలెన్నో వదులుకున్నాడు. అలాంటివాళ్లను సుశీల విమర్శిస్తూండడంతో, ఎన్నడూ లేనిది కసురుకుని పొరబాటు చేశాడు. ఏమాత్రం మాట పడని తత్వం ఆమెదని మరచిపోయాడు.

ఇక సుశీల శివాలెత్తినట్లు అరుస్తూ, అక్కడే ఆడుకుంటున్న చిన్నవాణ్ణి ఒక్కటి చరిచి, వాడి ఏడుపుతో తనూ శ్రుతి కలిపింది.

"అనండి .... నేనేగా పడేదాన్ని! ఉన్నదంతా వాళ్లకి ఊడ్చిపెట్టండి. మాకు చిప్పలు చేతుల్లో పెట్టండి!" అంటూ రాగాలు పెట్టింది.

అతనికీ కోపం పెరిగింది. ఆమెను నాలుగు తిట్టి, కారియర్ లేకుండానే ఆఫీసుకొచ్చేశాడు. అయినా ఆమె పెద్ద కంఠం చెవుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంది. మరోపక్క తండ్రి డిమాండు గుర్తొచ్చి కోపం ముంచుకొస్తున్నది.

ఆ సాయంకాలానికి గానీ ప్రకాశరావుకి కాస్త ప్రశాంతత చిక్కలేదు. అప్పటికి అతనో నిర్ణయానికొచ్చాడు.

'తనెందుకు అనవసరంగా బి.పి. పెంచుకోవాలి? తండ్రి ఎన్నయినా రాయనీ! ఎవరితోనైనా పోల్చనీ! తనేం ఫీల్ కాడు. తను పంపేదే పంపిస్తాడు. నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు. అంతే!'

ఇంటికెళ్తూ పిల్లలకు స్వీట్లు, సుశీలకు పూలూ తీసుకెళ్లాడు. అతని నిర్ణయం విని సుశీల చాలా ఆనందపడింది. తన కోపం పూర్తిగా మరిచిపోయింది.

జీతాల రోజు ఆఫీసు చాలా హడావుడిగా ఉంది. ఆఫీసు స్టాఫ్ కంటే, వాళ్లకి అప్పులిచ్చిన వడ్డీవాళ్లు పెందరాళే వచ్చారు. అప్పు తీసుకున్న మనిషి ఈ రోజు తప్పించుకుంటే మళ్లీ నెలరోజుల వరకూ పైసా రాలదని వాళ్లకు బాగా తెలుసు.

కాషియర్‌కు కొద్దిగా ఇవతల రంగారావు కూర్చుని, స్వీపర్‌కి వేసిన చందాలు వసూలు చేస్తున్నాడు.

"ఆమె పరిస్థితి ఎలా ఉంది?" డబ్బిస్తూ అడిగాడు ప్రకాశరావు.

"హోప్స్ లేవంటున్నారండీ! పొద్దున్న కూడా వెళ్లొచ్చాను. డబ్బు మాత్రం ధారాళంగా ఖర్చుపెడుతున్నది వాళ్లబ్బాయికి!" అన్నాడు రంగారావు.



ప్రకాశరావు సానుభూతిగా తల ఊపాడు.

కానీ ఆ సాయంత్రమే ఆమె చనిపోయినట్లు వార్త అందింది. స్టాఫంతా వెళ్లారు.

పూరిపాకల కార్మిక నగరమది. చిన్న షామియానా వేసి శవాన్నుంచారు. ఆడవాళ్లు శవంమీద పడి ఏడుస్తున్నారు. మొన్నటివరకూ తమ మధ్య పనిచేసిన మనిషి నేడు శవమైంది.

అందరూ జాలిగా చూస్తున్నారు.

'తనకా మనిషంటే సదభిప్రాయం లేదు. మంచీ చెడూ, పేదా గొప్పల తారతమ్యం లేదిక్కడ చావులో. అయినా ఆమె గుణగణాల్ని బేరీజు వేయడానికి తనకున్న అర్హతేమిటి?' శవాన్ని చూస్తూ తల దించుకున్నాడు ప్రకాశరావు.

సూర్యం దుఃఖానికైతే అంతు లేకుండా ఉంది. అంత మనిషీ చంటిపిల్లాడిలా ఏడుస్తున్నాడు పెద్దగా.

"ఊరుకో, సూర్యం! చావు ఎంతవాళ్లకీ తప్పదు. అయితే కాస్త ముందూ వెనుకా. అంతే!" అన్నారొకరు ఓదార్పుగా.

"నీలాంటి కొడుకుని కన్న ఆమె అదృష్టవంతురాలు. నీ సంపాదనెంత! పాతికవేలకు పైగా ఖర్చు పెట్టావు. అలా ఎంతమంది చేయగలరీ రోజుల్లో?" అన్నాడు రంగారావు.

పక్కనే నిలబడున్న ప్రకాశరావు తల ఊపాడు 'నిజమే నన్నట్లు'.

జులాయిలా తిరిగే ఈ సూర్యంలో అతనికి రెండో మనిషి కనిపిస్తున్నాడిప్పుడు.

"ఖర్చుదేముంది సార్? మరొక పాతికవేలైనా ఖర్చుపెడతాను. జీవితమంతా వడ్డీలు కట్టుకుంటాము. కానీ, సార్ ... మా అమ్మ మా నాన్న నా చిన్నప్పుడే పోతే నన్ను కంటికి రెప్పలా పెంచింది, సార్! తనెన్నో కష్టాలు పడి నా అవసరాలు తీర్చింది సార్! అలాంటి మా అమ్మ నాకెక్కడ దొరుకుతుంది, సార్?"

అతడు రంగారావు భుజంమీద తల ఆన్చి ఏడుస్తున్నాడు.

అక్కడున్న అందరి కళ్లూ చెమ్మగిల్లాయి.

అది అక్షర సత్యమని అందరికీ తెలుసు. గుర్తుండేది కొద్దిమందికే.

పక్కనే విచారంగా నిలబడున్న ప్రకాశరావు చెంపమీద ఛెళ్లున కొట్టినట్లు ఉలిక్కిపడ్డాడు. పదేళ్లనాటి దృశ్యమొకటి అతని కళ్లముందు నిలిచింది.

"అప్పులూ - వడ్డీల లెక్కలు నీకెందుకురా? అవి చూసుకోవడానికి, డబ్బు సమకూర్చడానికి నేనున్నాను! చదువు ... బాగా చదువు! అదే నీ డ్యూటీ ఇప్పుడు!" అంటున్న తండ్రి కనిపిస్తున్నాడు.

"ఇంత రాత్రి వరకూ చదివితే ఆరోగ్యం దెబ్బతింటుంది, నానీ!" పన్నెండు గంటలకు, నిద్రలో లేచి, వేడి పాలు తీసుకొచ్చి ఇస్తూ, అంటున్న తల్లి కనిపిస్తున్నది.

వాళ్లకి తానేం చేస్తున్నాడిప్పుడు?

'ముసలి వాళ్లకెంత పంపినా సంతృప్తి లేదు!' అని విసుక్కుంటున్నాడు.

'తాగుబోతని తాను ఈసడించుకున్న ఈ సూర్యం తనకంటే ఎంతో గొప్పవాడు కూడా!'

ప్రకాశరావుని అతని మనసే నిలదీస్తున్నది!

■

## కత్తిరింపులకు గురైన 'హేరామ్!'

దీపావళికి విడుదల కావలసిన చిత్రం 'హే రామ్!' సంక్రాంతి గడిచినా కూడా విడుదల కాలేదు. సెన్సారువారు ఆరు కట్స్ చేశారట. కమలహాసన్ మాత్రం ఆ యా దృశ్యాలు చిత్రీకరించటానికి తను చదివిన పుస్తకాలను ఆధారంగా తీసుకొచ్చారు. అవి నిషేధించ వలసినవే అయితే ఆ పుస్తకాలు కూడా ముందుగా నిషేధానికి గురైవుండాలి కదా అని ఆయన ప్రశ్న. దానికి సెన్సారువారి నుంచి ఏ విధమైన జవాబూ రాలేదు. ఇక రివైజింగ్ కమిటీకి వెళ్లటం తప్ప వేరే దారి లేదంటున్నారు కమల్. 16 కోట్లు భారీగా ఖర్చుపెట్టి తీసిన చిత్రమిది. అర్ధశతాబ్దచరిత్రను గుర్తు చేస్తూ తీశారు. ఇంతా చేసి కట్స్ చేసినా, కమల్‌ను మాత్రం చాలా మంచి చిత్రం తీశారని అభినందించారట సెన్సార్‌వారు. భలేగా వుంది! విమర్శలు చేసేవారందరినీ తన చిత్రం చూసి మరీ మాట్లాడ మంటున్నారు కమలహాసన్. చూద్దాం, ఎలాంటి రివిజన్ చేయించి చిత్రాన్ని విడుదల చేయిస్తారో!

ఎన్.

